ప్రజాశక్తి
ఆదివారం 03 ఆగస్టు 2025 5 కర్నూలు

రాజకీయాలకతీతంగా ప్రగతి

- నగరపాలక సర్వసభ్య సమావేశంలో మంత్రి టీజీ భరత్
- రూ.29.58 కోట్ల అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్
- వ్యక్తిగత దూషణలతో సభ వాయిదా

మాట్లాడుతున్న మేయర్ బివై రామయ్య

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు రాజకీయాలకతీతంగా పని చేద్దామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కోరారు. శనివారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మేయర్ బివై.రామయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రి టీజీ భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కమిషనర్ పి.విశ్వనాథ్ హాజరయ్యారు. 31 అజెండా అంశాలపై చర్చించారు. రూ..29.58 కోట్లతో అభివృద్ధి పనులకు పచ్చజెండా ఊపారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అభివృద్ధి పనులను జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేసేందుకు అందరూ కలిసి రావాలని కోరారు. ఏ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు జరిగినా ప్రారంభోత్సవాలకు సంబంధిత వార్డు కార్పొరేటర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. మేయర్ కలుగజేసుకొని భవిష్యత్తులో తప్పకుండా అలాంటి పొరపాట్లు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. మెడికల్ కళాశాల వద్ద షాపా మసీదు ముందు ఉన్న దుకాణాల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, దుకాణాలు తీసివేయాలని టౌన్ ప్లానర్ సమావేశంలో తెలిపారు. కార్పొరేటర్ జుబేర్ మాట్లాడుతూ మసీదు యాజమాన్యంతో మాట్లాడి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి న్యాయం చేయాలని కోరారు. 12వ వార్డ్ కార్పొరేటర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సి బిల్లుల పేరుతో 108 పనులకు 15 కోట్ల రూపాయలు ఎమ్మెల్యేలు, కాంట్రాక్టర్లు కలిసి దోచుకున్నారని అన్నారు. దీంతో వైసిపి కార్పొరేటర్లు వ్యక్తిగత దూషణలకు పాల్పడడం సరికాదని పోడియం ముందు బైటాయించి నిరసన తెలియజేశారు. సభలో గందరగోళం ఏర్పడడంతో మేయర్ సభను పదినిమిషాలు వాయిదా వేశారు. దీంతో కార్పొరేటర్లు అందరూ బయటికి వెళ్లిపోయారు. ఇదే సమయంలో మంత్రి, ఎమ్మెల్యే కూడా సభ నుండి వెళ్లిపోయారు. ఆ తర్వాత సభ ప్రారంభించగా సభ్యులు కోరం లేకపోవడంతో వాయిదా వేస్తూ ముగించారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్‌జెవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇన్చార్జ్ ఎస్ఈ పి.వి.శేష సాయి, రెవెన్యూ అధికారి జునైద్, వివిధ శాఖల అధికారులు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.



పోడియం ముందు బైటాయించి నిరసన తెలుపుతున్న వైసిపి కార్పొరేటర్లు

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరిత

మాట్లాడుతున్న మంత్రి టిజి భరత్

తీరని 'పొగాకు' వెతలు..!

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

పొగాకు రైతుల సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కావడం లేదు. గత సంవత్సరం బాగా రేటు పలకడంతో రైతులు పొగాకు పంట వైపు మళ్లారు. రూ.18 వేల గతంలో రేటు ఉండగా ఈ సంవత్సరం రూ.15000 ఇస్తామని అది కూడా ఇవ్వకుండా రూ.5000, రూ.4000, రూ.6000 మాత్రమే ఇచ్చారు. ఇప్పటికే చాలా మంది రైతుల దగ్గర పూర్తిగా కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు మాటల్లో స్వర్గం చూపిస్తున్నారు తప్ప ఆచరణలో రైతులకు మేలు చేసింది లేదు. జిల్లాలో ప్రధానంగా మూడు మండలాల్లో పంట విస్తారంగా వేశారు. కొన్ని మండలాల్లో వందల ఎకరాల్లో సాగు చేశారన్నారు. కంపెనీ వారు ప్రచారం చేయడం వల్ల పంట విస్తారంగా వేశారు. వేసిన పంటను పూర్తిగా కొనుగోలు చేయలేదు. జిల్లాలో పండిన పొగాకు పంటను పూర్తిగా కొనుగోలు చేయాలని ఇప్పటికే అనేక రూపాలలో ఆందోళన చేసినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరికి వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్లిన రైతుల పట్ల, రైతు సంఘం నాయకుల పట్ల చాలా దురుసుగా, అనుచితంగా ప్రవర్తించారు. ఎక్కువసేపు నిలబడితే మక్కులు ఇరుగుతాయని అనడం ఒక ప్రజాప్రతినిధిగా తగునా? ఇదేనా రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తి? రైతు సంఘం నాయకులపై ఎమ్మెల్యే అనుచరులు చెయ్యి చేసుకోబోగా అక్కడున్న పోలీసులు నివారించడంతో సద్దుమణిగింది. అయినా సమస్య పరిష్కారం కాలేదు. రైతుల దగ్గరే పొగాకు మిగిలి ఉంది. రైతులు అనేక సమస్యలతో సతమతమవుతూ బహుముఖమైన సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. పంటలకు ధరలు లేక, ఎరువులు పురుగుల మందులు అందక ఇబ్బందులకు గురవుతున్నారు. రైతులకు అవసరమైనంత అందించడంలోనూ ప్రభుత్వం విఫలమైంది.

దక్కని యూరియా : ఎరువు కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రానికి ఎరువులు వస్తున్నాయని తెలియడం ఆలస్యం వ్యవసాయ పనులు మాను కొని గంటల తరబడి క్యూలైన్‌లో వేచి ఉంటున్నారు. ఎరువుల కొరత నెలకొందనే సమాచారం రైతులను కలవర పెడుతోంది. ఖరీఫ్ సాగు సీజన్ ముంచుకొస్తున్నా ఆశించిన స్థాయిలో నిల్వలు చేరలేదు. విత్తు మొలకెత్తాక డిఎపి, కాంప్లెక్స్, సింగిల్ సూపర్ పాస్పేట్ వంటి ఎరువులు వినియోగిస్తారు. ఇక పైరు ఎదుగుదలలో నత్రజని (యూరియా) ఎరువులను వాడ తారు. సరిపడ ఎరువులు లేవనే సమాచారంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 877 ఆర్‌బికేలు ఉండగా 188 మాత్రమే 689 మాత్రమే ఉన్నాయి. వీటికి యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు ఇవ్వకుండా పిఎసిఎస్‌లకు, డిసిఎంఎస్‌లకు సరఫరా చేస్తున్నారు. ఆ సొసైటీలు 'కూటమి' పార్టీ నేతల చేతుల్లో ఉండటంతో వీటికి సరఫరా అవుతున్న యూరియా పలుకుబడి ఉన్న వారికే వెళ్లిపోతోంది. రైతులకు అందడం లేదు. అధికారులు రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి పొలాలకు పోజులిచ్చి హాజరు వేసుకుని వస్తుండడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కెఎంసి గ్రౌండ్‌కు ఎసరుపై ఆగ్రహం : కర్నూలు మెడికల్ కాలేజీ అల్యూమిని ట్రస్ట్ పేరుతో ఓల్డ్ విద్యార్థులు ఎన్నారై ఫండ్స్ తెచ్చి మల్టీపర్పస్ భవనాలు కట్టిస్తామనే పేరుతో మెడికల్ కాలేజీ గ్రౌండ్‌లోని 60 సెంట్ల (సుమారు రూ.60 కోట్లు) స్థలానికి ఎసరు పెట్టే ప్రయత్నాలు జోరందుకున్నాయి. కొలతలు వేయడానికి ఓల్డ్ విద్యార్థుల పేరుతో వచ్చిన వారిని వైద్య విద్యార్థులు, ప్రభుత్వ వైద్యులు అడ్డుకున్నారు. విద్యార్థులకు గ్రౌండ్ లేకుండా చేయడం ఏమిటని ప్రశ్నించారు.

రైతులకు వర్షాభావం దెబ్బ : ఈ ఏడాది వ్యవసాయ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కురిసిన వర్షాలకు రైతులు ఆముదం, వేరుశనగ, పత్తి, టమోటా, కంది, ఉల్లి తదితర పంటలను సాగు చేశారు. మండలంలో పత్తి, వేరుశనగ, ఆముదం పంటలను రైతులు అత్యధిక విస్తీర్ణంలో సాగు చేశారు. పత్తి పంట సాగు చేసి రెండు నెలలు గడుస్తుండడంతో పూత, సల్ల, కాయతో ఏపుగా పెరిగాయి. గత 20 రోజుల నుంచి వర్షాలు కురవకపోవడంతో పత్తి పంట ఎండు దశకు చేరి వాడుముఖం పట్టాయి. పత్తి మొక్కకు పూసిన పూత, సల్ల, కాయ రాలిపోతున్నాయి. పత్తి పంట ఒక ఎకరా సాగుకు విత్తన, నాటు సేద్యాలు, కలుపు, క్రిమిసంహారక, రసాయనిక ఎరువులు ఖర్చులు ఎకరాకు రూ.40 వేల దాకా పెట్టుబడులు పెట్టామని రైతులు వాపోతున్నారు. వర్షాలు కురవకపోవడంతో పంటలు సాగు కోసం పెట్టిన పెట్టుబడులు కూడా చేతికందే పరిస్థితులు లేవు.

12వ పిఆర్‌సి కమిషన్ ప్రకటించాలి

- బోధనేతర పనులు అప్పగించరాదు
- ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాల నేతలు డిమాండ్
- కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ధర్నా

ధర్నాలో మాట్లాడుతున్న కె.సురేష్ కుమార్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం లేదని ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆరోపించారు. వెంటనే 12వ పిఆర్‌సి కమిషన్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో 16 డిమాండ్లతో ఉపాధ్యాయులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్, రాష్ట్ర నాయకులు కె.ప్రకాష్ రావులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులకు బోధన అంశాలను కాకుండా బోధనేతర పనులను అప్పగిస్తుందన్నారు. గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలనే ఈ ప్రభుత్వం కూడా అమలు చేస్తుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం విద్యారంగం పట్ల నిరంకుశ విధానాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. పాఠశాల విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసే చర్యలను ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని కోరారు. ఇటీవల ప్రమోషన్లపై బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాలు ఇవ్వలేదని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని అనేకసార్లు విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు 11వ పిఆర్సి కమిషన్‌లో చెల్లించాల్సిన అరియర్స్ త్వరగా చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే డిఎ కూడా వెంటనే ప్రకటించాలన్నారు. ఈ డిమాండ్లన్నింటినీ పరిష్కరించాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఫ్యాప్టో జిల్లా చైర్మన్ సేవాలాల్ నాయక్, జిల్లా కార్యదర్శి భాస్కర్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్ పాటి, ఎస్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోకారి, జనార్ధన్, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇస్మాయిల్, మరియానందం తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు దావీదు, జిల్లా కార్యదర్శులు బాబు, దుర్గాప్రసాద్, ఇబ్రహీం, రాష్ట్ర కౌన్సిలర్ ఎల్లప్ప, సీనియర్ నాయకులు జయరాజు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండ

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా - 2,73,452 మంది రైతులకు రూ.183 కోట్లు జమ



మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని, జిల్లాలో అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకం కింద జిల్లాలో అర్హులైన 2,73,452 రైతులకు రూ.183 కోట్లు జమ అయినట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం ఎమ్మిగనూరు మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసిలో అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ 2025-26 మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి 3 విడతలుగా 20 వేల రూపాయలు అందిస్తుందన్నారు. మొదటి విడత కింద రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేసినట్లు చెప్పారు. హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కెనాల్ 3 వేల 500 క్యూసెక్కుల మేరకు వెడల్పు చేసినట్లు తెలిపారు. అలాగే 68 చెరువులను పూర్తిగా నింపుతామన్నారు. ఈ ఏడాది కూడా గాజుల దిన్నె ప్రాజెక్ట్‌కు నీటిని వదులు తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు మెగా చెక్కును కలెక్టర్ అందచేశారు. అలాగే రైతులకు విత్తన సంచులను అందజేశారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను ను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, వ్యవసాయ శాఖ జేడీ వరలక్ష్మి, తహశీల్దార్ శేషఫణి, ఏడి సయ్యద్ ఖాద్రీ, ఏవో శివశంకర్, తహశీల్దార్ శేషఫణి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురువ మల్లయ్య, వైస్ చైర్మన్ బోయ ఆంజనేయులు, టిడిపి నాయకులు కేటీ వెంకటేష్, వాల్మీకి శంకరయ్య, మురళీకృష్ణ రెడ్డి, అబ్రహం మహేష్, తిమ్మారెడ్డి, ఖాసీం వలి, పైరాజ్యం వెంకట రాముడు, సురేష్ చౌదరి, అయ్యాలప్ప, రాముడు పాల్గొన్నారు.

ప్రమోషన్ కౌన్సెలింగ్ చేపట్టాలి

- డిఎంహెచ్‌ఒకు ఎపి హంస వినతి

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

వినతి పత్రం ఇస్తున్న ఎపి హంస నాయకులు

ప్రమోషన్ల కౌన్సెలింగ్ నిర్వహించాలని ఎపి హంస జిల్లా అధ్యక్షులు రఘు బాబు, జిల్లా కార్యదర్శి సయ్యద్ షఫీ, జిల్లా ఉపాధ్యక్షులు కరుణానిధి కోరారు. శనివారం డిఎంహెచ్‌ఒ డాక్టర్ పి.శాంతి కళకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 4వ తరగతి ఉద్యోగుల సీనియారిటీ అర్హతలను బట్టి పోస్ట్ కన్వర్షన్‌కు అనుమతి కోరారు. ఆఫీస్ సబార్డినేట్ సీనియారిటీ జాబితా తయారు చేసి నేటికీ సంవత్సరం దాటినా జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్‌కు సంబంధించిన కౌన్సెలింగ్ నిర్వహించలేదని చెప్పారు. అర్హులైన కాంట్రాక్ట్ ఉద్యోగు లకు వంద శాతం గ్రాస్ శాలరీ ఇవ్వమని 2023 సంవత్సరంలో జారీ చేసిన ఉత్త ర్వులను తెలియజేస్తూ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ విజయ వాడ వారికి నివేదికలు పంపాలని కోరారు. కొత్తగా వచ్చిన సీనియర్ అసిస్టెంట్లకు తగు సూచనలిచ్చి ఉద్యోగుల పెండింగ్ ఫైల్స్ పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. డిఎంహెచ్‌ఒ స్పందిస్తూ... అన్ని విషయాలను చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు.

'కూటమి'తోనే రైతులకు భరోసా

- ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్

ప్రజాశక్తి - పత్తికొండ

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్

కూటమి ప్రభుత్వంతోనే రైతులకు భరోసా ఉంటుందని ఎమ్మెల్యే కెఇ.శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని చక్రాల గ్రామం రైతు సేవా కేంద్రంలో ఎంపిటిసి రాజు, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు ముని నాయుడుతో కలిసి అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం నిధుల విడుదల చేపట్టారు. ముందుగా ఎమ్మెల్యే శ్యామ్ కుమార్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరెడ్డికి పూలమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ రైతులకు చెక్కులు అందజేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పత్తికొండ ఆర్‌డిఒ భరత్ నాయక్, ఎడిఎ మోహన్ విజయ్ కుమార్, ఎంపిడిఒ కవిత, ఎఒ వెంకట్ రాముడు పాల్గొన్నారు.

అన్నక్యాంటీన్‌కు భూమి పూజ : పత్తికొండలో రూ.65 లక్షలతో ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటీన్‌ను ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ... రోజూ మూడు పూటల రూ.5లకే టిఫిన్, భోజనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆర్‌డిఒ భరత్ నాయక్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, ఎంపిడిఒ కవిత, డిప్యూటీ ఎంపిడిఒ నరసింహులు పాల్గొన్నారు.

రేపు షడ్రక్ ఐదో వర్ధంతి సభ

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూలు జిల్లా సిపిఎం నాయకులు టీ షడ్రక్ ఐదో వర్ధంతి సోమవారం 9 గంటలకు సూర్జిత్ భవన్ గడియారం ఆసుపత్రి దగ్గర సిపిఎం ఆల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. టి.షడ్రక్ అభిమానులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయకపోతే మరో విద్యుత్ పోరాటాన్ని ప్రభుత్వం చూడాల్సి వస్తుందని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు. శనివారం 32వ వార్డు ముజఫర్ నగర్‌లో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, నగర ఉపాధ్యక్షులు కె.సుధాకరప్ప, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎస్.హుస్సేన్ బాష, కెవిపిఎస్ ముజఫర్ నగర్ కార్యదర్శి కె.సురేష్ మాట్లాడారు. ఇప్పటికే ప్రజలు విద్యుత్ భారాలతో సతమతమవుతుంటే స్మార్ట్ మీటర్ల పేరుతో భారాలు వేయడానికి ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదని తెలిపారు. ఇలాగే మొండిగా వ్యవహరిస్తే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. స్మార్ట్ మీటర్ల వల్ల మీటర్ చార్జీ రూ.9 వేలు భరించాల్సి వస్తుందని, అది ఆరేళ్ల పాటు పని చేస్తుందని, మళ్లీ కొత్త మీటరు కొనాల్సి వస్తుందని తెలిపారు. స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5న విద్యుత్ సబ్ స్టేషన్ల దగ్గర ధర్నాలు చేస్తున్నామని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కె.మహేష్, మునిస్వామి, మాధవస్వామి, జె.రాజు, మాదన్న పాల్గొన్నారు.

సంతకాల సేకరణ చేపడుతున్న నాయకులు

శ్రీలక్ష్మీ విద్యా సంస్థల డైరెక్టర్ దీక్షిత్ సన్మానిస్తున్న నాయకులు

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

విద్యార్థి దశలోనే పిల్లలకు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని శ్రీ లక్ష్మీ విద్యా సంస్థల డైరెక్టర్ దీక్షిత్ జెవివి జిల్లా అధ్యక్షుడు బిడి సుదీర్ రాజు అన్నారు. శనివారం కర్నూల్ నగరంలోని స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జెవివి 18వ జిల్లా మహాసభల సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను శ్రీ లక్ష్మీ విద్యా సంస్థల డైరెక్టర్ దీక్షిత్ జె వి వి జిల్లా అధ్యక్షుడు బీడీ సుధీర్ రాజు పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సైన్సు ద్వారానే సమాజ అభివద్ధి సాధ్యమవుతుందన్నారు. అందుకు జన విజ్ఞాన వేదిక కషి చేస్తుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులకి సైన్సు అంశాలపై విస్తతంగా అవగాహన కల్పించాలని వారు కోరారు. ఈ సందర్భంగా 39 పాఠశాలలకు చెందిన 470 మంది విద్యార్థులు డ్రాయింగ్ పోటీలలో పాల్గొన్నారు. డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం, మొక్కల సంరక్షణ అనే అంశంపై డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి రాష్ట్ర నాయకులు రఘు బాబు, బాలోత్సవ కమిటీ కార్యదర్శి ధనుంజయ, సమతా జిల్లా కన్వీనర్ రమాదేవి, నగర కార్యదర్శి నాగరాజు, జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి ప్రకాష్, సహాయ కార్యదర్శి పెద్దక్క తదితరులు పాల్గొన్నారు.

అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించండి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

అమెరికా సామ్రాజవాదాన్ని వ్యతిరేకించాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం ఓర్వకల్ మండలం కేతవరం నన్నూరు గ్రామాలలో క్యూబా సంఘీభావ నిధిని వసూలు చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, సిఐటియు మండల అధ్యక్షులు షాజహాన్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మహేష్, రైతులు రంగస్వామి, బుగ్గ రాముడు, వెంకటస్వామి, బాబు నాగమ్మ సూర్యనారాయణ మోసుం భాష పాల్గొన్నారు.

పిఎం కిసాన్ పథకం విడుదల

ప్రజాశక్తి - గూడూరు

అన్నదాత సుఖీభవ పథకం శనివారం నాడు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జెసి డాక్టర్ బి.నవ్య చేతుల మీదుగా విడుదల కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాల్లో ముఖ్యంగా ఇది ఒక ఒకటని, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు సహకారం చేస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీల్లో భాగంగా 46.85.838 లక్షల మంది రైతుల ఖాతాలలో అన్నదాత సుఖీభవ సీఎం కిసాన్ పథకం కింద మొదటి విడతగా డబ్బులు రూ.7వేలు జమ చేస్తున్నారని తెలిపారు. సహకార సంఘం చైర్మన్ దానమయ్య, గూడూరు టిడిపి పట్టణ కన్వీనర్ కే రామాంజనేయులు, రేమట వెంకటేష్, సజన్, కౌన్సిలర్లు బుజ్జి, బుడ్డంగిలి, విద్య కమిటీ చైర్మన్ కర్ణ, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ నాయుడు, వాల్మీకి ప్రెసిడెంట్ బాబు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. **వెల్దుర్తి** సహకార సొసైటీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి టిడిపి జిల్లా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, మండల అధ్యక్షులు బలరాం గౌడ్, రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. **సి బెళగల్** మండలంలోని రైతులకు రూ.6.51 కోట్లు జమ అయినట్లు ఎఒ మల్లేష్ కుమార్ పేర్కొన్నారు. మండలంలో రైతులు సుమారు 10,133 మంది ఉన్నారని, నేటి నుంచి బ్యాంకుల్లో సరి చూసుకోవాలని ఎవరికైనా జమ కాలేదని తెలిస్తే సంబంధిత వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.



గూడూరులో చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే, జెసి

వెల్దుర్తిలో పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సంతకాల సేకరణ చేపడుతున్న నాయకులు

స్మార్ట్ మీటర్లు పెడితే పగులగొట్టండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాముడు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

స్మార్ట్ మీటర్లు ఇళ్లకు పెడితే పగులగొట్టండని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు టి.రాముడు తెలిపారు. శనివారం కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రజా వేదిక ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. సిఐటియు నగర ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాముడు మాట్లాడారు. స్మార్ట్ మీటర్లు పెట్టడం వల్ల ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడుతుందని తెలిపారు. ప్రజలపై భారాలు వేసి ప్రజల డబ్బును అదానికి దోచి పెట్టేందుకు కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ఇళ్లకు బిగిస్తున్నారని విమర్శించారు. ఈనెల 5న విద్యుత్ కార్యాలయాల ఎదుట జరిగే ధర్నాలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మార్కెట్ యార్డు లారీ హమాలీ యూనియన్ కార్యదర్శి బీసన్న, బి.రామకృష్ణ, మధు, సి.రామకృష్ణ పాల్గొన్నారు.

పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

పేదలు సాగు చేసుకుంటున్నాం భూములకు వెంటనే పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం ఓర్వకల్ మండలం కాల్వ గ్రామంలో ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న మైనార్టీ పేదల భూములను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్నతో కలిసి భూములను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా కాల్వ గ్రామంలోని ప్రభుత్వ భూములను ఒక సెంటు భూమిలేని మైనార్టీ నిరుపేద కుటుంబాలు సాగు చేసుకుంటున్నారు అయితే గత కొంతకాలంగా భూముల విలువ పెరగడంతో ఆ గ్రామంలోని కొందరు వీరిని తాగు చేయకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వ సహాయం నుండి అనేకసార్లు రెవెన్యూ అధికారులకు విన్నవించినా ఏమాత్రం స్పందించడం లేదని అన్నారు. తక్షణమే మండల తాసిల్దారు గారు మరియు వీఆర్వో సర్వేయర్లు సాగు చేసుకుంటున్నా భూములను పరిశీలన చేసి మైనార్టీ పేదలకు పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేదా వారు సాగులో ఉన్నట్టు నిర్ధారించి పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు సాగుదారులు రోకాబీ, హుస్సేన్ బి, మెహబూబ్ బి, సాహెబ్ మాలిక్, రెహమాన్ పాల్గొన్నారు.

భూములను పరిశీలిస్తున్న రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

మాట్లాడుతున్న నారాయణ

పందికోన నుంచి తాగునీరందించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు నారాయణ

ప్రజాశక్తి - ఆస్పరి

పందికోన రిజర్వాయర్ నుంచి ఆస్పరి మండలానికి తాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కెవి.నారాయణ డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య భవనంలో రామాంజనేయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నారాయణ హాజరయి మాట్లాడారు. పందికోన రిజర్వాయర్‌కు సంబంధించి పెండింగ్ పనులు చేపట్టేందుకు రూ.210 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని కలెక్టర్ తెలిపారని అన్నారు. పందికోన రిజర్వాయర్ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని, పందికోన రిజర్వాయర్ ద్వారా పైపులైన్ వేసి ఆస్పరి, వెంగళాయి దొడ్డి, ముత్తుకూరు చెరువులకు నీరు నింపాలని కోరారు. వేదవతి ప్రాజెక్టు కూడా మధ్యలోనే నిలిచిపోయిందని, ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు మొదలు పెట్టాలని కోరారు.వేదవతి ప్రాజెక్టు మ్యాప్ లోకి ఆస్పరి మండలాన్ని చేర్చాలన్నారు. మండలంలోని 33 గ్రామాల్లో తాగునీటి సమస్య తక్షణమే పరిష్కరించాల న్నారు.స్మార్ట్ మీటర్ల పై 5 న సిపిఎం,సిపిఐ ఆధ్వర్యం లో విద్యుత్ కార్యాలయం ఎదుట చేపట్టే కార్యక్రమంలో ప్రజలు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి బాలకష్ణ,మండల కమిటీ సభ్యులు మల్లేష్,మధు రెడ్డి,రవి,ఈరన్న,రవి పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో రెట్టింపు ఆదాయం

- జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజినేయులు

ప్రజాశక్తి - నందవరం

మాట్లాడుతున్న రామాంజినేయులు

ఆయిల్ పామ్ సాగుతో రైతులు రెట్టింపు ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు తెలిపారు. శనివారం పూలచింత గ్రామంలో ఉద్యాన శాఖ, లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి ఇచ్చే పంట ఆయిల్ పామ్ పంట అని సూచించారు. ఉద్యాన శాఖ నుంచి వంద శాతం సబ్సిడీతో మొక్కలు ఇవ్వడంతో పాటు, నాలుగేళ్ల పాటు నిర్వహణ ఖర్చు కోసం తోడ్పాటు ఉంటుందని తెలిపారు. ఆయిల్ పామ్ పంట సాగును చేపట్టే రైతులు దగ్గరలోని రైతు సేవా కేంద్రం సిబ్బంది ని లేదా లివింగ్ ఫుడ్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు. నాయకులు బండేగురుస్వామి, మండల ఉద్యాన శాఖ అధికారి శ్రీవాణి, మంత్రాలయం ఉద్యాన శాఖ అధికారి అపర్ణ, లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ సుమంత్ పాల్ పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ ప్రకటన పట్ల సిపిఎం హర్షం

ప్రజాశక్తి- దేవనకొండ

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

హంద్రీనీవా పెండింగ్ పనులు, పంట కాలువల నిర్మాణం, పందికోన రిజర్వాయర్ పరిధిలో సాగునీటి వినియోగం కోసం రూ.210 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు కలెక్టర్ రంజిత్ బాష చేసిన ప్రకటనపై సిపిఎం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సాగునీటి పెండింగ్ పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, మండల కమిటీ సభ్యులు అశోక్, యూసుఫ్ బాష తెలిపారు. శనివారం వారు మాట్లాడారు. జిల్లాలో హంద్రీనీవా సాగునీటి లక్ష్యాలను పదేళ్లు గడుస్తున్నా పూర్తి చేయడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. జిల్లాలోని క్రిష్ణగిరి, పందికోన రిజర్వాయర్ల ద్వారా, వివిధ స్లూయిజ్‌ల ద్వారా 80 వేల సాగునీరు ఇవ్వాలన్న లక్ష్యం నెరవేరడం లేదని పేర్కొన్నారు. పందికోన రిజర్వాయర్‌కు సంబంధించిన కుడి, ఎడమ కాలువలు పూర్తి కాకపోవడం, వాటికి పంట కాలువలు లేక పోవడంతో రైతులకు సాగునీరు అందడం లేదని తెలిపారు. వ్యయ ప్రయాసాలకోర్చి రైతులు సాగునీటిని వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. హంద్రీనీవా పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిధులు కేటాయించి హంద్రీనీవా పెండింగ్ పనులు, పంట కాలువల నిర్మాణం చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరారు. గుండ్లకొండ దగ్గర స్లూయిస్ ఏర్పాటు చేసి కోటకొండ, మాచపురం వరకు సాగునీరు ఇవ్వాలని తెలిపారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోరాటం

- వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి - ఆలూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదాని కంపెనీకి ఊడిగం చేసేందుకు రాష్ట్ర ప్రజలను కొల్లగొట్టేందుకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నాయని, దీనికి వ్యతిరేకంగా ప్రజలు తిరగబడాలని ఎపి రైతుసంఘం జిల్లా నాయకులు పి.హనుమంతు, వ్యకాస జిల్లా నాయకులు భూపేష్ తెలిపారు. శనివారం ఆలూరు జ్యోతిబసు భవన్‌లో వామపక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత ప్రభుత్వంలో ట్రూ అప్ చార్జీలు, అదనపు చార్జీలతో ప్రజలపై భారం వేస్తూ అదాని కంపెనీకి చెందిన స్మార్ట్ మీటర్లు బిగిస్తుండగా ప్రతిపక్షంలో ఉన్న టిడిపి స్మార్ట్ మీటర్లను ఇళ్లకు, బోర్లకు బిగిస్తే పగులగొట్టండని చంద్రబాబు, లోకేష్ చెప్పారని, అధికారంలోకి రాగానే స్మార్ట్ మీటర్లపై నోరు మెదపడం లేదని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగిస్తే పగలు ఒకరేటు, రాత్రి ఒకరేటు బిల్లులు వేయడమే కాకుండా ముందస్తుగా రీచార్జీ అమౌంట్ చేసుకుంటేనే ఇంటికి విద్యుత్ వస్తుందన్నారు. ఈనెల 5న వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల విద్యుత్ ఎఇ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు నాయకులు షాకీర్, రైతుసంఘం మండల కార్యదర్శి ఈరన్న, సిపిఐ మండల కార్యదర్శి రామాంజినేయులు, ఎఐటియుసి నాయకులు రంగన్న, ఎస్ఎస్.బాష, రాముడు, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు సవారప్ప పాల్గొన్నారు.

ఆలూరులో మాట్లాడుతున్న నాయకులు

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

ఎమ్మిగనూరు : ప్రజలపై ఆర్థిక భారం మోపే ప్రమాదకర స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవసహాయం, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు సి.గోవిందు, బి.రాముడు డిమాండ్ చేశారు. కెవిపిఎస్ కార్యాలయంలో సిఐటియు, కెవిపిఎస్ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల రద్దు కోసం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్.తిమ్మన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యుత్ చార్జీలు పెంచబోమని.. స్మార్ట్ మీటర్లు పగలగొట్టమని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం చెప్పిందని, అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీలు తగ్గించలేదని విమర్శించారు. ఈనెల 5న విద్యుత్ కార్యాలయం ముట్టడిని ప్రజలు, వ్యాపారులు, రైతులు, కార్మికులు, చేతి వృత్తిదారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మిగనూరు మండలం ప్రజా వేదిక కమిటీ ఏర్పాటు చేశారు. ప్రజాసంఘాల నాయకులు సి.హనుమంతు, అబ్దుల్లా, నరసయ్య, ప్రసాద్, రాజు, అనీఫ్, చాంద్ బాషా, బాలరాజు, చిన్ని ప్రసాద్, ఆంథోని, ఎసి.దేవదానం, మాల నరసన్న, డివైఎఫ్ఐ సురేష్, చేనేత కాలప్ప, జయన్న, కెవిపిఎస్ నాయకులు రాజా రమేష్, చిన్నప్ప, ఆనంద్, సోగనూరు రాముడు, రంగన్న, మెకానిక్ రాజు, గుంటప్ప పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న దేవ సహాయం

తుంగభద్రకు తగ్గిన ఉధృతి

ప్రజాశక్తి - కోసిగి

మండలంలోని కందుకూరు, అగసనూరు గ్రామ సమీపంలో ఉన్న రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ (ఆర్‌డిఎస్) వద్ద శనివారం నీటి ఉధృతి తగ్గింది. గత వారం రోజుల క్రితం హోస్పేట్ డ్యాం నుంచి 60 నుంచి లక్ష క్యూసెక్కుల వరద నీరు దిగువకు వదలడంతో ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరిగింది. నదీతీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుతం నీటి ఉధృతి తగ్గడంతో నదీతీర గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఆర్‌డిఎస్ కట్టపై ప్రస్తుతం ఒకటిన్నర అడుగుల మేర నీరు ప్రవహిస్తోంది.

ఆర్‌డిఎస్ వద్ద ప్రవహిస్తున్న తుంగభద్ర నీరు

బాబును నమ్మి మోసపోయారు : వైసిపి

ప్రజాశక్తి - కౌతాళం

ముఖ్యమంత్రి చంద్రబాబు మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోయారని వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, వెంకట్రామిరెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకం రెడ్డి, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కోఆప్షన్ సభ్యులు మాబు సాబ్, మండల నాయకులు రామన్న గౌడ్, చెన్నప్ప, బసవ ప్రభు పేర్కొన్నారు. శనివారం మండలంలోని మేలిగనూరు, నదిచాగి, కుంభాలనూరు, కుంభాలనూరు క్యాంపు, మరలి గ్రామాల్లో 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను వివరించారు. వైసిపి నాయకులు మహేష్, లింగన్న గౌడ్, రామస్వామి, అనిల్, బుచ్చి రాజు, చక్రవర్తి, వీరేష్, గురునాథ్ రెడ్డి, పాండురంగారెడ్డి, మల్లికార్జున రెడ్డి, సోమిరెడ్డి, అవతారం, పాల్ దినకరన్, అబ్దుల్ సమద్, వడ్డే రాముడు, ఇద్రుస్, సిద్దేష్, బసప్ప గౌడ్, సిద్ధన్న గౌడ్, సాధిక్, ముకన్న, తోవి నరసప్ప, ధర్మన్న పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని 19, 20వ వార్డుల్లో 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ' చేపట్టారు. వైసిపి నాయకులు బుట్టా నీలకంఠప్ప ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. వైసిపి పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, యూత్ తాలూకా అధ్యక్షులు నజీర్ అహ్మద్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు బోయ బజారి, పట్టణ యూత్ అధ్యక్షులు బోయ రాజు, శివప్రసాద్, కదిరికోట సునీల్ కుమార్, రాజారత్నం, యుకె.రాజశేఖర్, పాల శ్రీనివాస రెడ్డి, బాబా ఖాన్, వడ్డే వీరేష్, సోమేష్, మాచాని రఘు, రుద్రాక్షల బజారి, చిన్న, సావిత్రమ్మ, నరసింహులు, విశ్వనాథ్, రమేష్, లతారెడ్డి, గడ్డం అంజి, జేరుబండి రఘు వీర్, అల్తాఫ్, చంద్ర, సయ్యద్ ఫయాజ్, సోషల్ మీడియా షరీఫ్, సయ్యద్ చాంద్, శ్రీనివాసులు, జాంబనాథ్, మధు, బడేసాబ్, సయ్యద్ చాంద్, షరీఫ్ పాల్గొన్నారు.

కౌతాళం : ప్రచారం చేస్తున్న నాయకులు

ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న బుట్టా శివ నీలకంఠ

పిచ్చి కుక్కలా ప్రవర్తిస్తున్న జగన్

- కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

మంత్రాలయంలో మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

ఆలూరులో మాట్లాడుతున్న విష్ణువర్ధన్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్రంలో అధికారం కోల్పోయిన జగన్మోహన్ రెడ్డి పిచ్చి కుక్కలా అరవడం తప్ప ఏమీ చేయలేని స్థితిలో పశువులాగా ప్రవర్తిస్తున్నారని కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు విమర్శించారు. శనివారం స్థానిక పాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 'అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ యోజన పథకం'కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ యోజన పథకం కింద ప్రతి రైతు ఖాతాల్లో రూ.7 వేలు జమ చేసినట్లు చెప్పారు. గత ఎన్నికల్లో పార్టీ అధిష్టానం కాస్త ముందుగా టికెట్ ఇచ్చింటే రాఘవేంద్రరెడ్డి గెలిచేవారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో వైసిపి కనుమరుగవుతుందని తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఈసారి టిడిపి జెండా ఎగరాలని పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. అనంతరం టిడిపి ఇన్‌ఛార్జీ ఎన్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడారు. వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి చేసిన అరాచకాలకు, అక్రమాలకు త్వరలో జైలుకు వెళ్లడం ఖాయమని పేర్కొన్నారు. సకాలంలో వర్షాలు కురవడం వల్ల ప్రాజెక్టులు నిండు కుండలా ప్రవహిస్తున్నాయని, రైతులు ఆనందంగా పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బి.లక్ష్మన్న, బిజెపి ఇన్‌ఛార్జీ విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల సొసైటీ ఛైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి, కలుదేవకుంట సొసైటీ ఛైర్మన్ రాఘమ్మ, ఎల్ఎల్‌సి ఛైర్మన్ టిప్పు సుల్తాన్, మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య, ఆర్.లక్ష్మయ్య, యువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి, రాజారెడ్డి, ఎంపిటిసి మేకల వెంకటేష్, మాలపల్లి మాజీ సర్పంచి చావిడి వెంకటేష్, టిడిపి నాయకులు నరసింహ, రఘు, తహశీల్దార్ కె.రమాదేవి, ఎఒ జీరా గణేష్ పాల్గొన్నారు.

ఆలూరు : కూటమి ప్రభుత్వం రైతులకు భరోసానిస్తూ అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ కింద ఏడాదికి రూ.20 వేలు ఇస్తోందని కెడిసిసి ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, టిడిపి ఆలూరు తాలూకా పరిశీలకులు పూల నాగరాజు, టిడిపి నాయకులు వీరభద్రగౌడ్ తెలిపారు. శనివారం ఆలూరులోని వ్యవసాయ కార్యాలయం ఆవరణలో ఎడిఎ చెంగల రాయుడు ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం మొదటి విడతగా రూ.7 వేలు రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. ప్రత్యేకాధికారి చిరంజీవి, ఏబీసీ హెచ్ఎన్ఎస్ డిసి ఛైర్మన్ నగరడోన కిష్టప్ప, తెలుగు రైతు రాష్ట్ర నాయకులు నారాయణ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు పాల్గొన్నారు. **దేవనకొండ** మండల పరిషత్ కార్యాలయంలో ఎఒ ఉషారాణి రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, మాజీ సర్పంచి ఉచ్చీరప్ప, టిడిపి నాయకులు ఆకుల వీరేష్, మలకన్న, ఉప సర్పంచి సుభాన్, రాజా సాహెబ్, మస్తాన్, తిమ్మయ్య, శాంతికుమార్, బిజెపి నాయకులు వీరయ్య స్వామి, జనసేన నాయకులు ఉచ్చీరప్ప, వ్యవసాయ విస్తరణ అధికారులు మల్లికార్జున, అబ్దుల్ సలాం, గ్రామ వ్యవసాయ సహాయకులు కళావతి, హసీనా పాల్గొన్నారు. **హోళగుంద** రైతు భరోసా కేంద్రంలో అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం నిధుల విడుదల చేపట్టారు. తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్న హేట శేషగిరి, మండల కన్వీనర్ టి.తిప్పయ్య, ఎఒ ఆనంద్, ఎఇఒ విరుపాక్షి, ఆర్ఎస్‌కె సిబ్బంది రాజు నాయక్, రమేష్, శివ, కృష్ణ నాయక్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిదానంద పాల్గొన్నారు.

హోళగుందలో మాట్లాడుతున్న నాయకులు

మహారాజ శ్రీ కర్నూలు (ప్రొహిబిషన్ మరియు ఎక్స్‌సైజ్) 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.291/2022 ఇన్ ఓ.యస్.నెం.640/2022

శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు
... అర్జీదారులు/వాదులు

-వర్సెస్-

1.ముర్‌గన్ సరోజ
2.సి.క్రిష్ణ చైతన్య ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

మొదటి రెస్పాండెంటుకు నోటీసు

1) ముర్‌గన్ సరోజ భర్త మతాన్ తంగరాజ్,
ఇంటి.నెం.2-2-6-42,
మారుతి రెసిడెన్సి, బైరెడ్డి రైస్‌మిల్ దగ్గర,
స్టాంటాన్‌పురం, కర్నూలు.

పై కోర్టు యందు పై షెడ్యూలు దాఖాలా ఆస్తిపై ఇంజక్షన్ కోరుతూ మీపైన పైదావా దాఖలు చేసియున్నారు. ఇందులో మొదటి రెస్పాండెంటు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 01-9-2025వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

Schedule: Vacant House plot bearing plot No.94A in survey No.138 admeasuring 122.22 Sq Yards, or 1100 Sq Feets, Plotted under L.P.No. 431/85, Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal, Kurnool Dist.A.P. is bounded with boundaries:
Measuring : East - West : 55 feets.
North - South: 20 Feets
Bounded on : East : 33 feet road.
West: Plot No.83B.
North : Plot No.94B and South : Plot No.93B

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :01-9-2025

యం.డి.వి.జోగయ్యశర్మ
అర్జీదారుల పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు (ప్రొహిబిషన్ మరియు ఎక్స్‌సైజ్) 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.292/2022 ఇన్ ఓ.యస్.నెం.640/2022

శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు
... అర్జీదారులు/వాదులు

-వర్సెస్-

1.ముర్‌గన్ సరోజ
2.సి.క్రిష్ణ చైతన్య ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

మొదటి రెస్పాండెంటుకు నోటీసు

1) ముర్‌గన్ సరోజ భర్త మతాన్ తంగరాజ్,
ఇంటి.నెం.2-2-6-42,
మారుతి రెసిడెన్సి, బైరెడ్డి రైస్‌మిల్ దగ్గర,
స్టాంటాన్‌పురం, కర్నూలు.

పై కోర్టు యందు పై షెడ్యూలు దాఖాలా ఆస్తిపై ఇంజక్షన్ కోరుతూ మీపైన పైదావా దాఖలు చేసియున్నారు. ఇందులో మొదటి రెస్పాండెంటు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 01-9-2025వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

Schedule: Vacant House plot bearing plot No.94A in survey No.138 admeasuring 122.22 Sq Yards, or 1100 Sq Feets, Plotted under L.P.No. 431/85, Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal, Kurnool Dist.A.P. is bounded with boundaries:
Measuring : East - West : 55 feets.
North - South: 20 Feets
Bounded on : East : 33 feet road.
West: Plot No.83B.
North : Plot No.94B and South : Plot No.93B

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :01-9-2025

యం.డి.వి.జోగయ్యశర్మ
అర్జీదారుల పరం అడ్వకేటు,
కర్నూలు.

పోలీసు ఉద్యోగాల అడ్డా.. గోనెగండ్ల

- మండలం నుంచి 21 మంది ఎంపిక

ప్రజాశక్తి - గోనెగండ్ల

పోలీసు ఉద్యోగాల ఫలితాల్లో మండలం నుంచి 21 మంది పోలీసులుగా ఎంపికయ్యారు. అత్యధికంగా గోనెగండ్ల గ్రామం నుంచి 13 మంది, ఐరన్‌బండ నుంచి ముగ్గురు, కులుమాల నుంచి ఇద్దరు, గంజిహళ్లి, ఎర్రబాడు, అలువాల గ్రామాల నుంచి ఒక్కొక్కరు పోలీసులుగా ఎంపికై పోలీసు ఉద్యోగాల అడ్డా గోనెగండ్ల గడ్డ అని నిరూపించారు. ఉద్యోగాలకు ఎంపికైన యువకులందరూ సామాన్య, పేద, వ్యవసాయ రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారే.

ఒకే కుటుంబంలో ఇద్దరికీ...

పెద్దకట్ట సమీపంలో అచ్చుగట్ల షరీఫ్ రిటైర్డ్ ఎస్ఐ. ఆయన ఇద్దరు కుమారులు హుస్సేన్ వలీ, హసన్ వలీ తండ్రి స్ఫూర్తితో ఎపిఎస్‌పి కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. ఒకే కుటుంబంలో ఇద్దరు పోలీసు ఉద్యోగులు కావడం పట్ల సంతోషాలు వెల్లివిరిశాయి.

చిరు వ్యాపారుల కుమారులకు ఉద్యోగం

గోనెగండ్లలోని చింతలముని నల్లారెడ్డి దేవాలయం సమీపంలో కమాల్ బాష బీడి బంకు ద్వారా జీవనం సాగిస్తున్నారు. అతని కుమారుడు ఇమ్రాన్ పట్టుదలతో రాణించి ఎపిఎస్‌పి విభాగంలో పోలీసు ఉద్యోగం సాధించారు. గ్రామంలోని కొండపేటకు చెందిన చెక్కర సాబు మాబు వీధివీధికి తిరిగి చిన్న వ్యాపారం సాగిస్తూ కుమారుని చదివించారు. తండ్రి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కుమారుడు మన్సూర్ పోలీసు ఉద్యోగం సాధించారు.

క్వారీ కార్మికుల కుమారులు : గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన గుల్ల మరుసు ఓబు లేసు రాళ్ల కుమారుడు క్వారీ కార్మికునిగా జీవనం సాగిస్తున్నారు. ప్రమాదానికి గురై ఒక కాలు కోల్పోయినా చేతనైన పని చేసుకుంటూ తన కుమారుని చదివించారు. అతని కుమారుడు జి.నరసింహుడు ఎపిఎస్‌పి పోలీసుగా ఉద్యోగం సాధించారు. గ్రామంలోని మొట్టివీధికి చెంది న కందనాతి బడేసావలీ రాళ్లుగొట్టే క్వారీ కార్మికుడు. అతని కుమారుడు కందనాతి ఫారుక్ తన ప్రతిభతో ఎపిఎస్‌పి ఉద్యోగం సాధించారు.

వ్యవసాయ కుటుంబాల నుంచి పోలీసులుగా

గ్రామంలోని దరగల వీధికి చెందిన దరగల పెద్ద మాబు, దరగల చిన్న మాబు వరుసకు అన్నదమ్ములు. వీరి కుమారులు చాంద్ బాష, మహ్మద్ రఫీ ఎపిఎస్‌పి కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. అచ్చుగట్ల నజీర్ కుమారుడు హసన్ కూడా ఎపిఎస్‌పి విభాగంలో ఎంపికయ్యారు. ఇంకా గోనెగండ్ల గ్రామం నుంచే సాధిక్, జావీద్, యూనుస్‌లు కూడా ఎపిఎస్‌పి ఉద్యోగాలు పొందారు.

చీపుర్లు అమ్మి కొడుకును చదివించారు

గోనెగండ్లకు చెందిన తిప్పమ్మ, వెంకటేష్‌లది నిరుపేద కుటుంబం. చీపుర్లు తయారు చేసి అమ్మడం ద్వారా కుటుంబాన్ని పోషిస్తూనే కుమారుడు మహేష్‌ను డిగ్రీ దాకా చదివించారు. మహేష్ కూడా కుటుంబానికి ఆసరాగా నిలుస్తూ మరోవైపు ఉద్యోగం కోసం నాలుగేళ్లుగా నిరంతరం సాధన చేశారు. గతంలో ఎస్ఐ ఉద్యోగం చేజారింది. ప్రస్తుతం కానిస్టేబుల్ ఉద్యోగం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు మహేష్ తల్లిదండ్రులు.

ఐరన్‌బండ నుంచి ముగ్గురు

ఐరన్‌బండ గ్రామానికి చెందిన వలీ సాహెబ్ కుమారుడు షేక్ మాబు వలీ, సిద్ధపోగు దానమయ్య కుమారుడు ఏసేపు, సులువాయి నల్లారెడ్డి కుమారుడు శివ ఎపిఎస్‌పి పోలీసులుగా ఎంపికయ్యారు.

కులుమాల నుంచి ఇద్దరు

కులుమాల గ్రామం నుంచి గొల్ల రంగ వేణి అత్యధిక మార్కులు సాధించి సివిల్ పోలీసు విభాగంలో మహిళా పోలీసుగా ఎంపికయ్యారు. అదే గ్రామం నుంచి తెలుగు మద్దిలేటి ఎపిఎస్‌పి పోలీసుగా ఎంపికయ్యారు. గంజిహళ్లి గ్రామం నుంచి బోయ వీరనాయుడు, ఎర్రబాడు గ్రామం నుంచి బోయ రవికుమార్ ఎపిఎస్‌పి, అలువాల గ్రామం నుంచి ఒకరు ఎంపికయ్యారు.



'ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలి'

ప్రజాశక్తి - ఆస్పరి

అంగన్వాడీ వర్కర్లకు అమలు చేస్తున్న ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు, ఎఐటియుసి తాలూకా కార్యదర్శి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. శనివారం సిడిపిఒ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పోషణ్ ట్రాకర్, బాల సంజీవిని యాప్ సపోర్ట్ చేయడం లేదన్నారు. కేంద్రానికి సరుకులు అన్నీ ఒకేసారి రావని, సర్వర్ రాక లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని చెపారు. కేంద్రం నిర్వహణకు ట్యాబ్‌లు, 5జి నెట్ ఇవ్వాలని కోరారు. అంగన్వాడీ వర్కర్లు సిడిపిఒ కార్యాలయంలో ఫోన్లను రిటర్న్ చేశారని తెలిపారు. ఇక నుంచి ఆన్‌లైన్ పనులు చేయరని, గతంలో మాదిరిగా లబ్ధిదారుల హాజరు, ఆహార పంపిణీ రికార్డుల్లోనే నమోదు చేస్తారని పేర్కొన్నారు. అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షులు విశ్వకుమారి, వర్కర్స్ రసులా బేగం, రాధమ్మ, చిట్టెమ్మ, నాగవేణి, ఛాయాదేవి, ఆదిలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

50 శాతం రాయితీతో పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం అందించిన పశువుల దాణాను శనివారం 50 శాతం సబ్సిడీ మండల పశు వైద్యాధికారి వెంకటేష్ రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలానికి 50 కిలోలతో కూడిన 126 బస్తాల పశువుల దాణా వచ్చినట్లు తెలిపారు. ఈ దాణాను అన్ని రైతు సేవా కేంద్రాలకు పంపిణీ చేసి రైతులకు అందజేశామన్నారు.

సొసైటీ ఛైర్మన్ ఎంపికకు మరో ఆరు నెలలు

- బెల్డోనా సొసైటీ సిఇఒ హరికృష్ణ

ప్రజాశక్తి - చిప్పగిరి


పిఎం కిసాన్ ప్రసారంలో పాల్గొన్న హరికృష్ణ, రైతులు

ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఛైర్మన్ల ఎంపిక జరగని సొసైటీలకు మరో ఆరు నెలలు గడువు పెంచి నట్లు జిఒ వచ్చిందని బెల్డోన సొసైటీ సిఇఒ హరికృష్ణ తెలిపారు. శనివారం చిప్పగిరిలోని సొసైటీ కార్యాలయంలో పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ప్రత్యేక ప్రసారంలో సిఇఒ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఇఒ మాట్లాడారు. ఛైర్మన్లు లేని సహకార సంఘాల్లో గతంలో ఉన్న ప్రత్యేక అధికారులే విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. డిబిటి ద్వారా వచ్చే నిధులను సహకార సంఘాల ద్వారా విడుదల చేసి సహకార సంఘాలను బలోపేతం చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. డిబిటి ద్వారా లబ్ధి పొందాలనే రైతులందరూ తప్పనిసరిగా బ్యాంకు ఖాతాకు ఆధార్ కార్డు, ఎన్‌పిసిఐ లింకు చేసుకోవాలని కోరారు. బ్యాంకు సిబ్బంది ముక్కన్న, ఓబులపతి, రైతులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్‌ను సందర్శించిన ఎంపిపి

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయం బీసీ హాస్టల్‌ను ఎంపిపి గిరిజమ్మ, ఎంపిడిఒ నూర్జహాన్‌తో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజమ్మ మాట్లాడారు. బీసీ హాస్టల్‌లో డ్రెయినేజీ, తాగునీటి సమస్యలు ఉన్నాయని ఫిర్యాదులు వచ్చాయని, అందులో భాగంగా హాస్టల్‌ను సందర్శించామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సహకారంతో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఆర్‌ఒ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. త్వరలోనే డ్రెయినేజీ సమస్యను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం బీసీ హాస్టల్ సదుపాయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వైసిపి మండల ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, పంచాయతీ సెక్రటరీ ఉపేంద్ర రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి వెంకటరమణ, జడ్‌పిటిసి గోవిందమ్మ, ఎంపిటిసి వెంకటేష్, నాయకులు బజ్జప్ప, లక్ష్మయ్య, నారాయణ ఉన్నారు.

మహారాజ శ్రీ కర్నూలు (ప్రొహిబిషన్ మరియు ఎక్స్‌సైజ్) 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.640/2022

శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు
... వాదులు

-వర్సెస్-

1.ముర్‌గన్ సరోజ
2.సి.క్రిష్ణ చైతన్య ... ప్రతివాదులు

1వ ప్రతివాదికి దావా సమన్లు

1) ముర్‌గన్ సరోజ భర్త మతాన్ తంగరాజ్,
ఇంటి.నెం.2-2-6-42,
మారుతి రెసిడెన్సి, బైరెడ్డి రైస్‌మిల్ దగ్గర,
స్టాంటాన్‌పురం, కర్నూలు.

పై కోర్టు యందు పై షెడ్యూలు దాఖాలా ఆస్తిపై డిక్లరేషన్ కోరుతూ మీపైన పైదావా దాఖలు చేసియున్నారు. ఇందులో మొదటి ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 01-9-2025వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule: Vacant House plot bearing plot No.94A in survey No.138 admeasuring 122.22 Sq Yards, or 1100 Sq Feets, Plotted under L.P.No. 431/85, Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal, Kurnool Dist.A.P. is bounded with boundaries:
Measuring : East - West : 55 feets.
North - South: 20 Feets
Bounded on : East : 33 feet road.
West: Plot No.83B.
North : Plot No.94B and South : Plot No.93B

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :01-9-2025

యం.డి.వి.జోగయ్యశర్మ
వాది పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు (ప్రొహిబిషన్ మరియు ఎక్స్‌సైజ్) 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.293/2022 ఇన్ ఓ.యస్.నెం.640/2022

శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు
... అర్జీదారులు/వాదులు

-వర్సెస్-

1.ముర్‌గన్ సరోజ
2.సి.క్రిష్ణ చైతన్య ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

మొదటి రెస్పాండెంటుకు నోటీసు

1) ముర్‌గన్ సరోజ భర్త మతాన్ తంగరాజ్,
ఇంటి.నెం.2-2-6-42,
మారుతి రెసిడెన్సి, బైరెడ్డి రైస్‌మిల్ దగ్గర,
స్టాంటాన్‌పురం, కర్నూలు.

పై కోర్టు యందు పై షెడ్యూలు దాఖాలా ఆస్తిపై ఇంజక్షన్ కోరుతూ మీపైన పైదావా దాఖలు చేసియున్నారు. ఇందులో మొదటి రెస్పాండెంటు అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 01-9-2025వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

Schedule: Vacant House plot bearing plot No.94A in survey No.138 admeasuring 122.22 Sq Yards, or 1100 Sq Feets, Plotted under L.P.No. 431/85, Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal, Kurnool Dist.A.P. is bounded with boundaries:
Measuring : East - West : 55 feets.
North - South: 20 Feets
Bounded on : East : 33 feet road.
West: Plot No.83B.
North : Plot No.94B and South : Plot No.93B

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :01-9-2025

యం.డి.వి.జోగయ్యశర్మ
అర్జీదారుల పరం అడ్వకేటు,
కర్నూలు.

అబద్ధాలకు చిరునామా చంద్రబాబు

- వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి

ప్రజాశక్తి - కౌతాళం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబద్ధాలకు చిరునామా అని వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి విమర్శించారు. శనివారం వైసిపి నాయకులు దేశాయి ప్రహ్లాద చారి, ఏకం రెడ్డి, మాబు సాబ్, లింగన్న గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ చంద్రబాబు పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. ప్రజలకు అమలు కానీ హామీలిచ్చి అధికారంలో వచ్చి ప్రజలకు మోసం చేశారన్నారు. 14 నెలల పాలనకే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, అయినా ప్రజలకు మాయమాటలు చెబుతూనే కాలం వెల్లదీస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల కౌతాళంలో 40 కుటుంబాలు టిడిపిలో చేరినట్లు వచ్చిన వార్తలు అవాస్తమన్నారు. వెంకటరామిరెడ్డి, చెన్నప్ప, రామన్న గౌడ్, బుజ్జి స్వామి, బసవ ప్రభు, గురునాథ్ రెడ్డి, నాగభూషణ్ గౌడ్, సిద్ధన గౌడ్, భీమన్న గౌడ్, తోవి నరసప్ప, అనిల్ కుమార్, బుచ్చిరాజు, రామస్వామి, మహేష్, మారెప్ప పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి

టిబి రహిత భారత్ కోసం సహకరించాలి

- డాక్టర్ పవన్ కుమార్

ప్రజాశక్తి - ఆత్మకూర్

టిబి రహిత భారత్ కోసం ప్రజలందరూ సహకరించాలని డాక్టర్ పవన్ కుమార్ కోరారు. ఆత్మకూరు మండలంలోని ముష్టేపల్లి గ్రామంలో సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరి పెద్ద మస్తానయ్య ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ నందు డాక్టర్ జి పవన్ కుమార్ బైర్లూటి ప్రాథమిక కేంద్రం ప్రజలకు క్షయ వ్యాధిపై శనివారం అవగాహన కల్పించారు. జ్వరం, గళ్ళ, గళ్ళలో రక్తం పడడం, బరువు తగ్గడం, ఆకలి కాకపోవడం, సాయంత్రం పూట చెమటలు పట్టడం, చిన్నపిల్లలు బరువు పెరగకపోవడం, ఏదైనా రోగం చాలా రోజుల నుండి తగ్గకుండా ఉన్నటువంటి వాళ్ళు, క్షయ వ్యాధి సంబంధించిన గల్ల పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే క్షయ వ్యాధి మందులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల సలహాల మేరకు పూర్తి కోర్సును సరియైన సమయంలో తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డి. అహ్మద్ బాష, ఆరోగ్య కార్యకర్త ఇందిర ప్రభావతి, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఏ. శ్రీహరి, 104 పైలెట్ రఫీక్, ఆశా కార్యకర్తలు సుభాషిని బాయ్, భూషణమ్మ పాల్గొన్నారు.

యాప్‌ల పని భారాన్ని తగ్గించాలి : సిఐటియు

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి నాగరాజు

ప్రజాశక్తి - ఆత్మకూర్

యాప్‌ల పని భారాన్ని తగ్గించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నాగరాజు, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి. రత్నమ్ములు ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని సుదర్శన వర్మ భవనంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంపీహెచ్‌ఏ ఫిమేల్(హెల్త్ అసిస్టెంట్ ఫిమేల్), సెకండ్ ఏఎన్ఎంలను రీ డిప్లయ్మెంట్ క్యాన్సిల్ చేసి వారి పూర్వపు సబ్ సెంటర్లకు వారిని పంపాలన్నారు. సచివాలయంలో పని చేస్తున్న గ్రేడ్-3 ఏఎన్ఎంలను మాత్ర సంస్థ అయిన వైద్య ఆరోగ్యశాఖలో విలీనం చేయాలన్నారు. మెడికల్ రంగంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. పిఆర్‌సి కమిటీని నియమించి ఐఆర్ వెంటనే ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న డిఎలను వెంటనే విడుదల చేయాలన్నారు. సమావేశంలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శులు ఎం. శ్యామల, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్. మహేశ్వరి, ఎస్. కల్పలత, వసుంధర, లక్ష్మీదేవి, బేబీ, జ్యోతి, పద్మావతమ్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో.. ప్రొటెక్షన్ వాచర్‌కి గాయాలు

ప్రజాశక్తి - మహానంది

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ఆవులను ద్విచక్ర వాహనం ఢీకొని రవి అనే ప్రొటెక్షన్ వాచర్‌కు గాయాలైన ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు గోస్పాడు మండలం కాంద్రపల్లె గ్రామానికి చెందిన రవి అనే ప్రొటెక్షన్ వాచర్ బైక్‌పై ఈగల్ బేస్ క్యాంప్‌లో విధులు నిర్వహించడానికి శుక్రవారం అర్ధరాత్రి వస్తున్నారు. గాజులపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపాన రోడ్డుపై ఆవుల మంద కనిపించకపోవడంతో వాటిని ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో అతని తలకి గాయాలు అయ్యాయని తెలిపారు. రోడ్డు భద్రతా విభాగం సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పశువుల యజమానుల నిర్లక్ష్యంతో రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా పశువుల యాజమానులకు పట్టింపు లేకుండా పోయింది. ఆవులు రోడ్లపై పోట్లాడడం, నిలవడంతో వాహనదారులు, ప్రజలు ప్రదాదాల బారిన పడతున్నారు. రోడ్డు మధ్యలో ఆవులు తిష్ట వేసి వచ్చి పోయే వాహనాలకు స్పీడు బ్రేకర్లుగా మారుతున్నాయని, రాత్రిపూట కొద్దిగా వేగంగా వెళుతున్న సమయంలో ఆవులు గుంపులు గుంపులుగా రోడ్డుకు అడ్డంగా రావడంతో వాహనాలు తిరగబడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆవులు రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ వాహన చోదకులతో పాటు చిరు వ్యాపారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రాత్రి పూట దగ్గరికి వచ్చేంత వరకు ఆవులు పడుకున్నది అర్థం కాని పరిస్థితి. రోడ్డు మీద తిరిగే ఆవులను గోశాలకి తరలించాలని, లేదా తమ యజమానులు తీసుకొని వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

5నుండి ఆన్‌లైన్ వర్క్ బంద్ : అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - డోన్ : అంగన్వాడీ సెంటర్ నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పోషణ ట్రాకర్ బాల సంజీవని యాపు అమలుకు సపోర్టు చేయకపోవడంతో ఈ నెల 5 నుండి ఆన్‌లైన్ వర్క్ బంద్ చేస్తున్నట్లు డోన్ సిడిపిఓ శంషాద్ బేగంకి అంగన్‌వాడీ వర్కర్లు శనివారం వినతి పత్రం అందజేశారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శోభరాణి, ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు జయలక్ష్మీ, సులోచన, ప్రాజెక్టు నాయకురాలు రామత్‌బీ, సుమలత, సుభద్ర మాట్లాడారు. లబ్ధిదారులకు ఫోటో క్యాప్చర్ ఓటిపి ఎఫ్.ఆర్.ఎస్ ద్వారానే సరుకులు పంపిణీ చేయాలని పెట్టిన నిబంధనను అమలు చేయటానికి అనేక ఇబ్బందులు వస్తున్నాయన్నారు. సరుకులు అన్నీ ఒకసారి రావటం లేదని, నెట్ సిగ్నల్ లేకపోవడంతో సర్వర్లు పని చేయక లబ్ధిదారులందరూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్‌గా మార్పు చేయాలని, ఎఫ్ఆర్ఎస్ ఇన్ అవుట్ రద్దు చేయాలని, సెంటర్ నిర్వాణకు ట్యాబులు ఇవ్వాలని, 5జి నెట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు 4న ప్రాజెక్టులోని అంగన్వాడీ వర్కర్లు అందరూ టిడిపి వరకు ఫోన్లు తిరిగి ఇచ్చేస్తామని తెలిపారు. ప్రధాన మంత్రి మాత వందన పథకం కొత్తగా అంగన్వాడీలకు అప్పగించడం అన్యాయమన్నారు. అంగన్వాడీ వర్కర్లకు వేతనాలు పెంచాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మారుస్తూ ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అమ్మపాలు ఆరోగ్యానికి అమృతం

- కిమ్స్ కడల్స్‌లో తల్లిపాల వారోత్సవాల వేడుక

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్ : తల్లిపాలు అమతంతో సమానం అనిరు కిమ్స్ కడల్స్ హాస్పిటల్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ హెచ్‌ఏ.నవీద్ తెలిపారు. అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని కిమ్స్ కడల్స్ హాస్పిటల్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తల్లిపాలు బాల్యం నుంచి ఆరోగ్యానికి పునాది వేస్తాయని అన్నారు. గర్భిణీలు, కొత్త తల్లులైన వారు, వైద్యులు సుధాకర్, కె.రఫీక్ అహ్మద్, గోవర్ధన్ రెడ్డి, భారతి, ఫణిభూషన్, సుష్మ తదితరులు హాజరయ్యారు. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రు పాలు ఇవ్వడం అత్యంత అవసరమని సూచించారు. అలాగే కోడుమూరు పట్టణం సచివాలయం-2లో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగప్రసాద్ బాబు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. వైద్యాధికారి డాక్టర్ మదన శేఖర్, డెమో శ్రీనివాసులు శెట్టి, మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత పాల్గొన్నారు. వైద్యులు నాగరాజు, సామజిక ఆరోగ్య అధికారి రాధామోహన్, స్టాఫ్ నర్సులు సౌజన్య, ఉమా రాణి, శ్రీనివాసులు, ప్రాజెక్షనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

బళ్లారి రాఘవ జిల్లాకు గర్వకారణం

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

అంతర్జాతీయ నటుడు, తెలుగు, కన్నడ, హిందీ, ఆంగ్ల భాషల్లో మేటి నటునిగా పేరొందిన బళ్లారి రాఘవ కర్నూలు జిల్లా అల్లుడు కావడం జిల్లా ప్రజలందరికీ గర్వకారణమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం రాత్రి స్థానిక టిజివి కళాక్షేత్రంలో బళ్లారి రాఘవ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. వివిధ సంస్థలకు చెందిన కళాకారులు హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కోలాచలం శ్రీనివాసరావు, బళ్లారి రాఘవ, ధర్మవరం రామకృష్ణమాచార్యులు బళ్లారిలో ఉంటూ 150 ఏళ్ల క్రితం తెలుగు నాటక రంగాన్ని విశేషంగా ప్రచారం చేశారన్నారు. బళ్లారి రాఘవ నటన చూసి రవీంద్రనాథ్ ఠాగూర్ మురిసిపోయారన్నారు. ఆంగ్ల కవి జార్జి బర్నాడ్ షా 'నీవు తెలుగువాడిగా పుట్టినందువల్ల తగినంత గుర్తింపు రాలేదు. ఇంగ్లండ్‌లో పుట్టి ఉంటే షేక్స్‌పియర్ కవి కన్నా గొప్ప పేరు వచ్చేద'ని ప్రశంసించారని తెలిపారు. వక్తలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం బళ్లారి రాఘవ జయంతిని అధికారికంగా ప్రకటించినా జిల్లా అధికారులు మొక్కుబడిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాకారులకు ఎవరికీ ఆహ్వానం పంపించకపోవడం విచారకరమన్నారు. వ్యాఖ్యాత ఇనాయతుల్లా మాట్లాడుతూ... కర్నూలు ప్రశస్తిని దేశ విదేశాల్లో చాటినట్లు తెలిపారు. పి.దస్తగిరి, నవీన్ చౌదరి, భాస్కర్, అజీజ్ శ్రీనివాసరెడ్డి, రాజారత్నం, కెవి.రమణ, శామ్యూల్, గురుమూర్తి, సివి.రెడ్డి, మోహన్, యాగంటీశ్వరప్ప, బాల వెంకటేశ్వర్లు పాల్గొని బళ్లారి రాఘవ జీవిత విశేషాలను గూర్చి మాట్లాడారు. మొదటి స్వాతంత్ర్య సమరయోధుని నాటకం ఆగస్టు 15న ప్రదర్శిస్తున్నట్లు టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు ప్రతి ఓబులయ్య తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 1847లో ఆంగ్ల ప్రభుత్వం ఉరి తీసిందని, మన మొదటి తిరుగుబాటు కన్నా ముందే ఆయన తిరుగుబాటు చేశారని, ఆయన జీవిత చరిత్రను పల్లెటూరు శేఖర్ రచించగా తాను దర్శకత్వం వహించారు. స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా ఈ నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు వెల్లడించారు.

ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు : జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ , మద్యం తాగి వాహనాలు నడుపుతూ ప్రజలకు ఎవరైనా అసౌకర్యం కల్గిస్తే చర్యలుంటాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం తెలిపారు. పోలీసులు నేర నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారని, విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో భద్రత భావం పెంపొందించడం , రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా కర్నూలు పోలీసులు చర్యలు చేపట్టారని తెలిపారు. రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దష్టి సారించారన్నారు. గత నెలలో డ్రంకన్ డ్రైవ్ కేసులు 928 నమోదు చేశారని, ఒక్కొక్కరిపై రూ. 3 వేల నుండి 10 వేల వరకు కోర్టు వారు జరిమానాలు విధిస్తున్నారని పేర్కొన్నారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 1,790 నమోదు చేశారు. ఒక్కొక్కరిపై రూ.1,000 జరిమానా విధించారన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారి పై నిరంతరం గట్టి నిఘా కొనసాగుతోందన్నారు. ప్రజలు రోడ్డు భద్రత నియమాలను, వాహన చట్టాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. శనివారం జిల్లావ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్‌లు నడిపే వారు హెల్మెట్ ధరించాలని, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్‌తో వాహనాలు వెళ్లకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ర్యాగింగ్ అవాస్తవం : ప్రిన్సిపల్ నరసమ్మ

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ విషయంలో వాస్తవం లేదని, ర్యాగింగ్‌కు ఏమాత్రం సంబంధం లేదని కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ తెలిపారు. శనివారం యాంటీ ర్యాగింగ్ కమిటీ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడినట్లు చెప్పలేదని తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారని, ఈ సమయంలో ఉత్సవాల అంశాన్ని ర్యాగింగ్ పేరుతో ప్రచారం చేయడం విద్యార్థులకు నష్టమని చెప్పారు. హాస్టల్‌లో ఎన్నో ఏళ్లుగా విద్యార్థులు స్వేచ్ఛగా జరుపుకునే ఉత్సవాలకు సంబంధించిన అంశమని, ఆ అంశంపైనా ఎవరైనా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసినట్లు విచారణలో తేలితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బిఎస్ఎన్ఎల్ నుంచి ఆజాది కా

- రూ.1కే 30 రోజుల పాటు రోజూ 2 జిబి డేటా, ఉచిత కాల్స్, ఉచిత సిమ్

- కర్నూలు టెలికాం డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ రమేష్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆత్మనిర్భర భారత్‌లో భాగంగా బిఎస్ఎన్ఎల్ పూర్తి స్వదేశీ సాంకేతికతతో 4జి సేవలను దేశవ్యాప్తంగా ప్రారంభించి మంచి లాభాలతో ముందుకెళ్తోందని కర్నూలు టెలికాం డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి.రమేష్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవం మాసం ఆగస్టులో బిఎస్ఎన్ఎల్ 'ఆజాద్ కా ఆఫర్'ను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ నెలలో ఎవరైనా కొత్త సిమ్‌ను బిఎస్ఎన్ఎల్ నుంఇ పూర్తి ఉచితంగా పొంది.. రూపాయికే 30 రోజులపాటు రోజూ 2జిబి డేటా, ఉచిత కాల్స్ పొందవచ్చని చెప్పారు. ఇతర ఆపరేటర్ నుంచి బిఎస్ఎన్ఎల్‌కు పోర్ట్ అయిన వారికి కూడా ఈ ఆఫర్ వర్తిస్తుందని తెలిపారు. వినియోగదారులు దగ్గర్లో ఉన్న బిఎస్ఎన్ఎల్ సేవా కేంద్రం లేదా రిటైలర్‌ను సందర్శించి ఈ ఉచిత ఆఫర్‌ను పొందాలని కోరారు. 4జిని ప్రారంభించిన తర్వాత డేటా స్పీడులో మంచి వృద్ధిని నమోదు చేసుకున్న తరుణంలో ఈ ఆఫర్ వినియోగదారులకు మంచి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

రోడ్డుకు మరమ్మతులు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - ఆదోని

అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. 'ఈ రోడ్డులో నడిచేది ఎలా' ప్రజాశక్తిలో వెలువడిన వార్తకు స్పందించిన అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేయడం పట్ల ప్రజలు శనివారం హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని డీఎస్పీ బంగ్లా నుంచి ఈఎస్ఐ ఆస్పత్రి రైల్వే గేటు మీదుగా వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉండేది. రోడ్డుకు అధికారులు మరమ్మతులు చేపట్టారు. చిన్నపాటి వర్షం కురిసినా గుంతలో నీరు నిలవడం వల్ల బురదలో అటుగా వెళ్లేవారు ఇబ్బంది పడేవారు. ఈ సమస్యపై ప్రజాశక్తిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన మున్సిపల్ కమిషనర్ కృష్ణ, డిప్యూటీ ఇంజినీర్ గోపీనాథ్ స్పందించి ప్రొక్లెయిన్ ద్వారా గుంతల్లో మట్టితో పూడిపించి రహదారిని బాగు చేశారు.

రోడ్డుకు మరమ్మతులు చేయిస్తున్న అధికారులు

ప్రస్తుతం రాకపోకలకు అనుకూలంగా ఉందని అటుగా వెళ్లేవారు చెబుతున్నారు. మరమ్మతులు కాకుండా పూర్తిస్థాయిలో సిమెంట్ రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

రసాయన శాస్త్రంలో పరిశోధనలు జరగాలి

- సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

నేటి సమాజం మరింత అభివృద్ధి చెందాలంటే రసాయన శాస్త్రంలో కొత్త పరిశోధనలు జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం సిల్వర్ జూబ్లీ కళాశాలలో జాతీయ రసాయన శాస్త్రం దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రసాయన శాస్త్ర పితామహుడు ప్రఫుల్లా చంద్రరే చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. అధ్యాపకులు బాలరాజు, వెంకన్న, అనూష, బంగారు బాబు, అల్తాఫ్ అహ్మద్, ఎల్లా కృష్ణ, ఓబులేసు, వాహీద్ మహ్మద్, నాగ సురేష్, రాఘవేంద్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రజలు సంతోషంగా ఉన్నారు : మంత్రి టిజి.భరత్

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి భరత్

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

తమ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి.భరత్ తెలిపారు. శనివారం నగరంలోని జోహరాపురంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఏయే పథకాలు అందాయని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ... త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తామని ఆయన చెప్పారు.

సమయపాలన పాటించాలి : ఎంపిడిఒ

మాట్లాడుతున్న ఎంపిడిఒ పుల్లయ్య

ప్రజాశక్తి - నందవరం

సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపిడిఒ పుల్లయ్య తెలిపారు. శనివారం ఆయన మండలంలోని పెద్దకొత్తిలి గ్రామంలో పర్యటించారు. సచివాలయాన్ని సందర్శించి ఉద్యోగుల హాజరు, మూవ్‌మెంట్ రిజిస్టర్‌ను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. సచివాలయ పరిధిలో అమలవుతున్న పథకాలు, సర్వేల గురించి ఆరా తీశారు. గ్రామంలో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

రైతుకు అండగా కూటమి ప్రభుత్వం

- సొసైటీ ఛైర్మన్ వెంకటపతి రాజు

మాట్లాడుతున్న వెంకటపతి రాజు

ప్రజాశక్తి - కౌతాళం : కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని కౌతాళం సొసైటీ ఛైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో సొసైటీ ఛైర్మన్, డైరెక్టర్లు, వ్యవసాయ అధికారులు ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటపతి రాజు, తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటూ రైతుల కళ్లల్లో ఆనందం చూసేందుకు కృషి చేస్తోమని తెలిపారు. సిఇఒ వెంకటేష్, సొసైటీ డైరెక్టర్లు కురువ వీరేష్, ముల్లా నబీసాబ్, టిడిపి నాయకులు డాక్టర్ రాజానంద్ పాల్గొన్నారు.

శిక్షణతో పాటు ఉద్యోగావకాశం

- సాంఘిక సంక్షేమ అధికారులు

ప్రజాశక్తి - ఆదోని : బీఎస్సి నర్సింగ్, జీఎన్ఎమ్ కోర్సు పూర్తి చేసిన నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ మహిళ నిరుద్యోగులకు జర్మనీలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు జర్మనీ భాషపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు సిద్ధప్ప, నాగమద్దయ్య తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వాస్పత్రులు, నోబుల్ ఒకేషనల్ జూనియర్ కళాశాల, పద్మావతి ఒకేషనల్ జూనియర్ కళాశాల, ఆర్ఎస్ నర్సింగ్ కళాశాలల్లో చదువుతున్న నర్సింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాధిక, ఎఎస్‌డబ్ల్యుఒ కె.బాబు ఆదేశాల మేరకు నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. 35 ఏళ్ల కన్నా తక్కువగా ఉన్న బీఎస్సీ నర్సింగ్ చేసి రెండేళ్ల క్లినికల్ అనుభవం కలిగిన వారు, జిఎన్ఎమ్ కోర్సు చేసే మూడేళ్ల క్లినికల్ అనుభవం కలిగిన వారు ఈ ఉద్యోగాలకు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతులు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించవచ్చని సూచించారు.

రాష్ట్రంలో చేనేతలకు ఉచిత విద్యుత్‌పై హర్షం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు : చేనేత మగ్గాల కోసం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రకటించినందుకు చేనేత కార్మికుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, చేనేత, జౌళి శాఖ మంత్రికి, ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డికి టిడిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం టిడిపి చేనేత సంఘం నాయకులు నరసప్ప, ధామ నరసింహులు, బి.నాగరాజు, మిన్నప్ప, దేవేంద్ర, ఈరన్న, నాగరాజు మాట్లాడారు. చేనేత మగ్గాల కోసం నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందజేయడం ఆ రంగానికి ఎంతో మేలు చేసే నిర్ణయమని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని చేనేతలు తెలిపారు.

ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ ఏకగ్రీవం

ప్రజాశక్తి - మద్దికెర : ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి మండల కమిటీ సభ్యులు మాదిగ జాతి అభివృద్ధికి కృషి చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు, సుభాష్ చంద్ర, రెడ్డి పోగు భాస్కర్ సూచించారు. శనివారం మద్దికెర డిపిఎపి హాలులో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా గద్దల నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాంబాబు, ఉపాధ్యక్షులుగా చంద్ర మాదిగ, ప్రధాన కార్యదర్శిగా రత్నమయ్యను ఎన్నుకున్నారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు నరేంద్ర, నాగార్జున, ఈశ్వరయ్య, ఉలిగప్ప, బొజ్జన్న పాల్గొన్నారు.

శివేగారి దేవమ్మ నవలా పురస్కారం- 2024కు ఎంపికైన 'ప్రణయ హంపి'

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

ప్రతిష్టాత్మక దేవమ్మ నవలా పురస్కారం 2024 గాను కర్నూలు జిల్లాకు చెందిన డైట్ కళాశాల అధ్యాపకులు ఒక కథా, నవలా రచయిత మారుతి పౌరోహితం రాసిన ప్రణయ హంపి నవల ఎంపికైంది. ఈ మేరకు నిర్వాహకులు ప్రకటన విడుదల చేశారు. రచనల్లో వస్తుశిల్ప వైవిధ్యం, శైలితో, యాస, మాండలీకంతో రాసిన రచయితలు లేరనుకుంటున్న సందర్భంలో యాసలో, ప్రాంతీయ మాండలీకంలో కాలువ కథను తొలిసారిగా రాసిన కథా రచయిత మారుతీ పౌరోహితం. కథల్లో పల్లెసీమల్లోని మట్టి పరిమళాలకోసం నిరంతరం వెతికే అన్వేషి. కరవు, వలస, అగ్రకుల ఆధిపత్యం, సామాజిక అవరోధాల మధ్యన సాగుతున్న జీవితాల్ని, ఆ జీవితాల సంఘర్షణల్ని సీమసాహిత్యంలోనే కాక, సీమ హక్కుల సాధన ఉద్యమంలో బలమైన వాణిగా వినిపిస్తున్న కరవు సీమలో పుట్టిన ఉద్యమ కారుడైన రచయిత, అధ్యయనశీలి మారుతి పౌరోహితం. సనాతన సంప్రదాయ బ్రాహ్మణ పురోహిత్యం చేసే కుటుంబంలో ఎమ్మిగనూరు తాలూకా గువ్వలదొడ్డి గ్రామంలో 25 మే 1970లో పౌరోహితం హనుమంతయ్య- అనసూయమ్మ దంపతులకు జన్మించారు. కథా రచయితగా 2022లో ఊరిమర్లు కథసంపుటి తీసుకురాగా అందులోని ఊరిమర్లు కథకు తెలుగు తల్లి కెనడా అవార్డు తాతారావు అలియాస్ రజినీకాంత్ అనే కథకు అదే తెలుగు తల్లి కెనడా అవార్డు రెండోసారి అందుకున్నారు. అతను రాసిన కుశలంబేగదా ఆంజనేయ అనే కథకు ఖమ్మం ఇస్తటిక్స్ అవార్డు లభించింది. అలాగే 2023లో హాసిని రామచంద్ర పురస్కారం అందుకున్నారు. ఆయన రాసిన నీళ్లింకని నేల కథ తెలుగు కథా సాహిత్యంలోనే సంచలనం.

పతకాలతో తిరిగి రావాలి

- జిల్లా ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ శెట్టి

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

పల్నాడు జిల్లాలో జరగబోయే 19వ రాష్ట్రస్థాయి ఫ్లోర్ బాల్ పోటీలలో జిల్లా క్రీడాకారులు విజేతలుగా, పతకాలతో తిరిగి రావాలని జిల్లా ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ శెట్టి ఆకాంక్షించారు. శనివారం కర్నూల్ రైల్వే స్టేషన్ నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లే జిల్లా క్రీడాకారులకు ఆయన వీడుకోలు పలికారు. ఆయన మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. జిల్లా ఫ్లోర్ బాల్ సంఘం కార్యదర్శి ఈశ్వర్ నాయుడు మాట్లాడుతూ ప్రతిభ చూపి పతకాలు సాధిస్తే నజరానా అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శేషు, వెంకటలక్ష్మి, మాధవి, భాగ్య లక్ష్మి పాల్గొన్నారు.

వార్డులకు నోడల్ అధికారుల నియామకం

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్ : నగరంలో పరిపాలన సౌలభ్యంలో భాగంగా పారిశుధ్యం, తాగునీటి సరఫరా, అభివృద్ధి పనులు, ఆక్రమణలు తొలగింపు, సి అండ్ డి వేస్ట్ మేనేజ్మెంట్, తదితర పనులు, కార్యక్రమాల పర్యవేక్షణకు నగరపాలక కమిషనర్ ప్రత్యేక అధికారులను నియమించారు. ఒక్కొక్క అధికారికి కొన్ని వార్డులు కేటాయించి, వాటికి నోడల్ అధికారిగా వ్యవహరించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతిరోజు ఉదయం 7:30 నుండి 9 గంటల వరకు శానిటేషన్, ప్లానింగ్, అమినిటీస్ కార్యదర్శులతో కలిసి కేటాయించిన వార్డులను సందర్శించాలని, సాయంత్రం 5 లోపు ఆయా వార్డుల్లో అభివద్ధి పనుల పురోగతి, కార్యక్రమాల అమలు స్థితిగతులను నివేదికలు సమర్పించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

వక్ఫ్ బోర్డ్ భూముల క్షేత్ర పరిశీలన

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్ : కర్నూలు పట్టణంలోని వక్ఫ్ భూములను కర్నూలు వక్ఫ్ ఇన్స్పెక్టర్ షేక్ ముక్తార్ భాష క్షేత్ర స్థాయిలో శుక్రవారం పరిశీలించారు. ఈ మేరకు కర్నూలు నగరంలోని ముజఫర్ నగర్ పరిధిలో ఉన్న దర్గః హజారత్ సయ్యద్ ఇషాక్ సనుల్లః ఖాద్రి రోజా దర్గాకు సంబంధించి సర్వే నెంబర్ 218లో 19.65 సెంట్లు భూమి ఉందన్నారు. క్షేత్ర పరిశీలన చేయగా అక్కడ గమనించిన విషయం ఆ భూమి వెంచర్ ప్లోట్టింగ్ అయి ఉందని, ఆక్రమణ, అమ్మకాలు మరియు రిజిస్ట్రేషన్ అయ్యాయన్నారు. ఈ విషయంపై ఉన్నత అధికారులకు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. జిల్లా కలెక్టర్ వారి ద్వారా కర్నూల్ ఆర్‌డిఓ, జిల్లా రిజిస్టర్‌కు నివేదిక కొరకు ఫైల్ పెట్టామన్నారు. ఈ భూమి అన్యక్రాంతానికి పాల్పడిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వక్ఫ్ బోర్డు వారి అనుమతులు లేకుండా వర్ఫ్ భూమి పైన ఎవరికీ అర్హత ఉండదని, ఒకవేళ ఏమైన నిర్ణయాలు తీసుకున్నా అది వక్ఫ్ చట్టానికి విరుద్ధమని తెలిపారు.

తల్లిపాల వారోత్సవాలు పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : ఓర్వకల్ మండలంలోని నన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు పోస్టర్లను సంచార చికిత్స జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ రఘు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు అందించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతారని పేర్కొన్నారు. వైద్యులు డాక్టర్. నాగరాజు, సామజిక ఆరోగ్య అధికారి రాధామోహన్, స్టాఫ్ నర్సులు సౌజన్య, ఉమా రాణి, శ్రీనివాసులు, వైద్య సిబ్బంది, ప్రాజెక్షనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : అకాడమిక్ ప్రారంభంలోనే సెలవు రోజుల్లో తరగతులను నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు రమణ కుమార్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఆర్ఐఓ జి.లాలప్పను కలిసి వినతి పత్రం అందజేశారు.

తైక్వాండో విజేతకు అభినందనలు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్ : సిరాక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న గువ్వల శ్రీలత విజయవాడలో జరిగిన తైక్వాండో పోటీల్లో సిల్వర్ మెడల్, సర్టిఫికెట్ సాధించినందుకు పాఠశాల అధినేత జిఎండి ఇబ్రహీం అభినందించారు. ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు తైక్వాండో లోజిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని హర్షం వ్యక్తం చేసారు. ప్రధానోపాధ్యాయులు వజిరాఖాతున్, డి మేరీ స్వప్న, టీచర్ రమేష్ బాబు, ఖాజా హుస్సేన్, డీకే దుర్గా, షెకూన్ బీ, రమ్యశ్రీ, శ్రావణి, నవీన్, మాస్టర్ టి.వెంకటేశ్వర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

4న కలెక్టరేట్‌లో గ్రీవెన్స్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : ఈ నెల 4న సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో ఉంటుందన్నారు.

ఖేలో ఇండియాలో 'కెవిఆర్'కు పతకాలు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్ : ఈనెల 1న డిఎస్ఎ అవుట్‌డోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి ఖేలో ఇండియా పోటీల్లో కెవిఆర్ విద్యార్థినులు 26 పతకాలు సాధించారు. శనివారం కళాశాల ఆభరణంలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కెవిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ఈ రోజుల్లో మహిళలు చదువుతోపాటు ఉషూలాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటే ఆరోగ్యానికి, ఆత్మ రక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థినులకు పతకాలు, సర్టిఫికెట్లను అందజేశారు. కెవిఆర్ కళాశాల అధ్యాపకులు పావని, పీడీ ఇన్‌ఛార్జీ డాక్టర్ ఆర్తిచక్ర, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ కృష్ణవేణి, హాస్టల్ ఇన్‌ఛార్జీ డాక్టర్ విజయలక్ష్మి, హాస్టల్ ఇన్‌ఛార్జీ పి.మౌనిక, శిక్షకులు మాస్టర్ టి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సర్తాజున్నిసా బేగం ఉల్చాల జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా విద్యార్థులకు క్రీడా దుస్తులను వితరణ చేశారు. శనివారం ఆమె తన సొంత ఖర్చులతో 20 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. విద్యార్థులు చదువుతో పాటు, క్రీడల్లో రాణించాలని ఆమె సూచించారు. ప్రధానోపాధ్యాయులు రఘురామిరెడ్డి, పీడీలు అరుణ, హైమవతి, ఈవై.దాస్, శేషమ రాజు పాల్గొన్నారు.